# నాలుగు గోడలు

రేణుక అయోల



**కవిత:** నాలుగు గోడలు

**రచన:** రేణుక అయోల

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: మే 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2676

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# నాలుగు గోడలు

నువ్వు వెళ్ళిపోవడం చూడడం మానేస్తాను!

ఖాళీతనం అనుకోవడం ఇప్పటికిది రెండవసారి

దిగులు మధ్యనే జీవన నిర్మాణం అంటున్నావు

ఈ నాలుగు గోడలు

ఊడలు దించుకున్న వృక్షంలా భయపెడుతోంది

ఇది వెలుతురు ఉన్న చీకటి

నమ్ముతావా

నమ్మవు

చీకటిచేసి అరచేతులు వెచ్చగా పట్టుకుంటావు

ఖాళీతనం ఒక వస్తువు అంటావు

పారేస్తే పోతుంది అంటావు

హృదయపు లోతుల గానాన్ని నువ్వు ఎందుకు వినవు

నువ్వు పరిచితుడివా అపరిచితుడవా

విస్మయాలలోకి కొత్త దృశ్యాలలోకి తోసేయ్యకు

దీర్ఘనిశ్వాసలోకి ఒదిగి పోకు

ఆత్మ శాంతిని పొందలేదు

నువ్వు వెళ్ళావో

వున్నావో

అర్థం కాని ఖాళీతనం

ఎదురుచూడలేని బలహీనత

అందుకే అనుకుంటాను

నువ్వు నాపక్కనే ఉన్నావని
ఎవరు నువ్వు అని ప్రశ్నించడం మానేస్తాను

వరండాలో నిల్చుని నువ్వు వెళ్లిపోవడం
చూడడం మానేస్తాను

★

For Latest Telugu Books - Visit now:
Kinige
.com